


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

ఆదివారం

16 నవంబర్ 2025 పేజీలు : 08


మసీదు కమిటీలు, ముతవల్లీలు.. ఇమాం, మౌజన్‌లకు

# జీతాలు ఇవ్వాల్సిందే !

- ఇమామ్, మౌజన్‌ల గౌరవ వేతనాలకు, జీతాలకు ముడిపెట్టొద్దు
- ఆర్థికంగా ఆదుకునేందుకు గౌరవ వేతనాలు ప్రవేశపెట్టాం
- గౌరవ వేతనాలే జీతాలని ఇబ్బంది పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం
- ఇమామ్, మౌజన్‌లకు జీతాలు ఇవ్వాల్సిన బాధ్యత కమిటీలు, ముతవల్లీలపై ఉంది
- డైరెక్ట్‌గా ఇమామ్, మౌజన్‌ల అకౌంట్లో గౌరవ వేతనాలు వేయాలని ఆలోచిస్తున్నాం
- ఇల్లు లేని పేద ఇమామ్, మౌజన్‌లకు ప్రభుత్వం నుంచి ఇల్లు ఇప్పిస్తాం
- నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు, ఏపీ వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ షేక్.అబ్దుల్ అజీజ్



**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :**

ఇమామ్, మౌజన్‌ల 12 నెలల గౌరవ వేతనాలు విడుదలైన సందర్భంగా నెల్లూరులోని ఇమామ్, మౌజన్‌లు ఏపీ వక్ఫ్‌బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌ను హరనాథపురంలోని వారి నివాసంలో శనివారం ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.. ఇమామ్, మౌజన్‌లకు రావాల్సిన గౌరవ వేతనాలు ఆలస్యమై ఇబ్బంది పడిన మాట వాస్తవమేనని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అందరూ అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం ఆర్థికంగా చితికిపోయినా.. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా.. ముస్లింల పట్ల చంద్రబాబుకు ఉన్న నిబద్ధతతో ఇమామ్, మౌజన్‌లకు రావాల్సిన 12 నెలల గౌరవ వేతనాలు విడుదల చేశారన్నారు. ఇటీవల కాలంలో గ్రామీణ ప్రగతి బ్యాంకులు ఇతర బ్యాంకులో విలీనం కావడం వల్ల 5 వేల మందికి గాను 800 మందికి ఐఎఫ్‌ఎస్సి కోడ్ సరిగా లేనందున డబ్బులు -మిగతా 2లో

తాగు, సాగునీరు

# విడుదల

- కండలేరు సామర్థ్యంపై ఆందోళన అక్కర్లేదు
- హెడ్ రెగ్యులేటర్ నుండి నీరు విడుదల చేసిన ఎమ్మెల్యే కురుగొండ్ల



**రాపూరు, మేజర్‌న్యూస్ :**

రాపూరు మండలంలోని కండలేరు జలాశయం హెడ్ రెగ్యులేటర్ నుండి ప్రజల సాగు, తాగునీరు అవసరాల కోసం వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ గంగ అధికారులతో కలిసి లాంఛనంగా నీరు విడుదల చేశారు. శనివారం సాయంత్రం హెడ్ రెగ్యులేటర్ దగ్గర పూజా కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే కే.రామకృష్ణ గంగా హారతి ఇచ్చి బటన్ నొక్కి సాగు, తాగునీరు అవసరాల కోసం నీటిని విడుదల చేశారు. అనంతరం -మిగతా 2లో

రోడ్డు భద్రత నియమాలు పాటించడం ద్వారా

# ప్రమాదాలు తగ్గవచ్చు

జిల్లా ఎస్పీ డాక్టర్ అజితా వేజెండ్ల



**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :**

నెల్లూరులోని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లావ్యాప్తంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు గల కారణాలు, నివారణ చర్యలపై పిపిటి ద్వారా అధికారులకు పలు సూచనలు చేశారు. అదేవిధంగా జిల్లావ్యాప్తంగా ఉన్న యాక్సిడెంట్ ఏరియాలను గుర్తించాలని, తదుపరి ఏయే సమయాల్లో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి ? ఎలాంటి వాహనాలకు ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి ? ప్రమాదాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం, బ్లాక్ స్పాట్లలో ఆర్అండ్‌బి, ఇంజనీరింగ్ పనుల గురించి, తదుపరి ఎంప్లోచ్మెంట్ చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అంతేకాకుండా రోడ్డు ప్రమాదాల నివారణకు సమగ్ర ప్రణాళికలు.. ముందస్తు ఏర్పాట్లతో ప్రమాదాల నివారణకు కృషి చేయాలని, బ్లాక్ స్పాట్‌లను గురించి -మిగతా 2లో

# ఏపీజీ గ్యాస్ పైప్‌లైన్‌లపై తవ్వకాలు నిషేధం




వివరాలు 8లో

# వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవాలి



వివరాలు 2లో

కమిషనర్ వైఓ నందన్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతినెల మూడో శనివారం 'స్వచ్ఛ్ ఆంధ్ర - స్వర్ణాంధ్ర' కార్యక్రమం నిర్వహిస్తోంది. శనివారం వీఆర్ మున్సిపల్ పాఠశాల ప్రాంగణంలో 'స్వచ్ఛతా హి సేవ' కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితులు అరెస్ట్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పెట్రోల్‌బంకుల లక్ష్యంగా వివిధ జిల్లాల్లో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు అంతర్‌రాష్ట్ర నిందితులను అరెస్ట్ చేశామని ఆత్మకూరు డిఎస్‌పి కె.వేణుగోపాల్ పేర్కొన్నారు. ఆయన శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నిందితులను చూపి వివరాలు తెలిపారు. అనాల శివ, నల్లమల లూథర్‌లను స్థానిక బైపాస్‌రోడ్డువద్ద అరెస్ట్ చేశామని ఆయన వివరించారు. నెల్లూరు జిల్లా ఎస్‌పి అజితవేజెండ్ల ఆదేశాల మేరకు తన పర్యవేక్షణలో సిఐ గంగాధర్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం నిందితుల కదలికలను గుర్తించి అరెస్ట్ చేశారన్నారు. అనాలశి గతంలో పెట్రోల్‌బంకుల్లో పని చేసిన అనుభవంతో స్వైపింగ్ మిషన్లులో ఉన్న నగదుబదిలీ ప్రక్రియద్వారా సొమ్మును తన ఖాతాల్లోకి మళ్ళించే విధానం ఉపయోగించాడని డిఎస్‌పి తెలిపారు. మిర్యాలగుడలో మొదటగా రెండు లక్షలరూపాయల మోసానికి పాల్పడ్డాడని, అనంతరం ఒంటరిగానే మేడికొండ, జగ్గయ్యపేట, కోదాడ, సూర్యాపేట, నాగార్జునసాగర్ ప్రాంతాల్లో 1.75లక్షల రూపాయల నగదును ఈవిధంగానే దోచుకున్నాడన్నారు. నల్గొండ జైలులో శిక్ష అనుభవించే సమయంలో నల్లమల ఎర్రబ్బాయితో పరిచయం ఏర్పడగా బయటకు వచ్చాక ఇద్దరు కలిసి వరుసదొంగతనాలకు పాల్పడ్డారని, కర్నూలు, నంద్యాల, భీమవరం, నాగూర్‌కర్నూలు, మాచవరం, జలదంకి,సంగం ప్రాంతాల్లో పెట్రోలుబంకుల నగదును ఫోన్‌పే ద్వారా డబ్బులు పంపి తిరిగి స్వైపింగ్ మిషన్‌ల ద్వారా తమ ఖాతాల్లోకి మళ్ళించుకున్నారని డిఎస్‌పి వివరించారు. మాచవరంలో ఒక బైక్‌ను దొంగిలించి ఆ బైక్‌పై తిరిగినట్లుగా వెల్లడైందన్నారు. ఈ కేసును విసయవంతంగా ఛేదించినందుకు ఆత్మకూరు సిఐ గంగాధర్, ఎస్‌ఐలు జిలానీ, తిరుమలరావు, పోలీస్ సిబ్బందిని డిఎస్‌పి అభినందించారు.



## ఎమ్మెల్యే కురుగొండ్లను సన్మానించిన అశోక్ రెడ్డి

**రాపూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని కండలేరు జలాశయం హెడ్ రెగ్యులేటర్ నుండి వెంకటగిరి, గూడూరు, శ్రీకాళహస్తి నియోజకవర్గాల ప్రజల అవసరాల నిమిత్తం తాగు-సాగునీరు విడుదల చేసే కార్యక్రమంలో పాల్గొనేందుకు శనివారం సాయంత్రం విచ్చేసిన వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణను ఇటీవల రాపూరు మండలం తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షులుగా నియమితులైన చెన్ను అశోక్ రెడ్డి శాలువాకప్పి ఘనంగా సత్కరించారు.

# వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవాలి : కమిషనర్

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల మూడో శనివారం నిర్వహిస్తున్న 'స్వచ్ఛ్ ఆంధ్ర - స్వర్ణాంధ్ర' కార్యక్రమం నిర్వహణలో భాగంగా నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ నేతృత్వంలో శనివారం స్థానిక వీఆర్ మున్సిపల్ పాఠశాల ప్రాంగణంలో 'స్వచ్ఛతాహి సేవ' కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా కమిషనర్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు సిబ్బందితో 'వ్యక్తిగత పరిశుభ్రత, సమాజ పరిశుభ్రతపై సమగ్ర అవగాహన' అంశంపై ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధన కోసం స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులు విద్యార్థి దశ నుంచే చక్కటి అవగాహన పెంచుకొని ఆరోగ్యంగా ఎదగాలని సూచించారు. బహిరంగ ప్రదేశాలలో మలమూత్ర విసర్జన చేయడం మానుకోవాలని, పెద్దలకు కూడా బహిరంగ విసర్జనపై అవగాహన కల్పించాలని విద్యార్థులకు కమిషనర్ సూచించారు. టాయిలెట్ వాడిన ప్రతిసారి చేతులను నీళ్లతో శుభ్రం చేసుకోవాలని, కాచి వడపోసిన నీటిని సేవించా లని తెలిపారు.




పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులంతా అవగాహన పెంచుకోవాలని, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ తమ పరిధిలో మొక్కలను నాటి సంరక్షించాలని, మొక్కల పెంపకాన్ని ఆదర్శంగా చేపట్టాలని కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో సెట్నెల్ సీఈవో నాగేశ్వరరావు, సిబ్బంది, వీఆర్ మున్సిపల్ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, నెల్లూరు నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కనకాద్రి, వివిధ విభాగాల అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తాగు, సాగునీరు విడుదల

*(మొదటి పేజీ తరువాయి)*

ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ.. వెంకటగిరి, గూడూరు, శ్రీకాళహస్తి నియోజకవర్గాలకు చెందిన ప్రజల సాగు, తాగునీరు అవసరాల కోసం కండలేరు హెడ్ రెగ్యులేటర్ నుండి నీటిని విడుదల చేయడం జరిగిందని చెప్పారు. రైతులకు సాగునీరుతో పాటు ప్రజలకు అవసరమైన తాగునీరు కూడా ఎంత మేరకైనా ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రస్తుతం హెడ్ రెగ్యులేటర్ నుండి 650 క్యూసెక్కుల నీరు విడుదల చేయడం జరిగిందని, ప్రస్తుతం కండలేరు జలాశయంలో 58 టీఎంసీలు పైబడి నీరు నిల్వ ఉందని, ఇంకా వరద ప్రవాహం వల్ల వచ్చే నీటిని స్టోర్ చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారని, కండలేరు డ్యామ్‌కు వచ్చిన ప్రమాదం లేదని, ప్రజలు ఆందోళన చెందకుండా నిర్భయంగా ఉండవచ్చని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ చెప్పారు. తమది రైతుల పక్షపాత ప్రభుత్వమని, ప్రజల ప్రయోజనాల కోసం ఎంత ఖర్చైనా నిధులను విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ స్పష్టం చేశారు.



కండలేరు హెడ్ రెగ్యులేటర్ నుండి సాగు, తాగునీరు విడుదల చేసేందుకు విచ్చేసిన ఎమ్మె ల్యే కురుకుండ రామకృష్ణకు నూతన రాపూరు మండల టీడీపీ అధ్యక్షులు చెన్ను అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే రామకృష్ణకు చెన్ను శాలువా కప్పి స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎస్ఈ సుబ్రహ్మణ్యం రావు, ఈఈ గజేంద్రరెడ్డి, డీఈ నాగేంద్ర కుమా ర్, ఏఈ అనిల్ కుమార్, కూటమి నాయకులు నల్లవడ్ల రమణారెడ్డి, దందోలు వెంకటేశ్వర్లురెడ్డి, పచ్చిగల రత్నం, సూర్యప్రకాష్ యాదవ్, కోటినాయుడు, టిఎన్ ప్రసాద్ నాయుడు, పఠాన్ చాంద్‌బాషా, మారంరెడ్డి మధుసూదన్ రెడ్డి, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రతే - ఆరోగ్య పరిరక్షణ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాలతో కొడవలూరు మండల కేంద్రంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రాలో భాగంగా పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. పరిసరాల పరిశుభ్రతలో భాగంగా స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. కొడవలూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుబ్బారావు, మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు నాప వెంకటేశ్వర్లు నాయుడు, జిల్లా ఉపాధ్యక్షుడు కరకట్ట మల్లికార్జున, ఈఓపీఆర్డీ మహేశ్వరి, పంచాయతీ కార్యదర్శులు, కొడవలూరు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## మసీదు కమిటీలు, ముతవల్లీలు.. ఇమామ్, మౌజన్‌లకు జీతాలు ఇవ్వాల్సిందే !

*(మొదటి పేజీ తరువాయి)*

ఆలస్యమయ్యాయని తెలిపారు. నూతన ఐఎఫ్ఎస్సి కోడ్‌ని అప్లోడ్ చేయగానే వారి గౌరవ వేతనాలు వారి అకౌంట్లో పడతాయని తెలిపారు. రాష్ట్రంలోని మసీదుల ప్రెసిడెంట్లు, ముతవల్లీలు.. ఇమామ్, మౌజన్‌లకు జీతాలు ఇవ్వాల్సిందేనని, జీతానికి గౌరవ వేతనానికి ముడి పెట్టొద్దని, వారికి జీతం ఇవ్వాల్సిన బాధ్యత మసీదు కమిటీలపై ఉందన్నారు. ఇమామ్, మౌజన్‌లను ఆర్థికంగా ఆదుకునేందుకే గౌరవ వేతనాలు తీసుకొచ్చామని, వారికి జీతాలు ఇవ్వకుండా ఇబ్బంది పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. డైరెక్ట్‌గా ఇమామ్, మౌజన్‌ల అకౌంట్‌లోకి గౌరవ వేతనాలు వేసేందుకు ఆలోచిస్తున్నామని, త్వరలో నిర్ణయిస్తామని పేర్కొన్నారు. గౌరవ వేతనాలే జీతాలని చెప్పి సరిపెట్టడం సరికాదని, ఇమామ్, మౌజన్‌లను ఇబ్బంది పెడితే సహించబోనన్నారు. గత 2014-19 ప్రభుత్వ హయాంలో ఇమామ్, మౌజన్‌లకు ఇళ్ల స్థలాలను ప్రతిపాదించి పలు భూములను పరిశీలించామని, ప్రభుత్వం మారటంతో అది ఆగిపోయిందన్నారు. ప్రతి పేదవాడికి సొంతింటిని ఇవ్వాలన్న బాధ్యత లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళుతుందని, ఇప్పటివరకు ఎవరికైతే ఇల్లు లేదో, ప్రభుత్వం వద్ద నుండి ఎవరైతే తీసుకోలేదో.. అటువంటి ఇమామ్, మౌజన్‌లకు ఇంటి స్థలాలను ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జాఫర్ షరీఫ్, ఇంతియాజ్, సమీహుస్సేని, నౌషాద్, కాలేషా, ఇమాం, మౌజన్‌లు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలు తగ్గవచ్చు

*(మొదటి పేజీ తరువాయి)*



రోడ్డు భద్రత నియమాల గురించి వాహనదారులతో పాటు పట్టణ, గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని, రోడ్డు భద్రతలకు సంబంధించి ఎన్‌హెచ్ఏఐ, ఇతర అన్ని శాఖల సమన్వయంతో సైన్ బోర్డులు, లైటింగ్ సిస్టం, పెయింటింగ్ వర్క్స్, ట్రాఫిక్ కోన్స్ ఏర్పాటు చేయాలని ఎస్పీ ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా హైవేపై హెచ్చరిక బోర్డులు, రేడియం స్టిక్కర్స్, ఇసుక డ్రమ్ముల ఏర్పాటు, విజిబుల్ పోలీసింగ్, హైవేపై స్టాపర్స్ ఏర్పాటు వంటి పలు వినూత్న కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ మార్గదర్శకం చేశారు. ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ప్రాధాన్యత గురించి వివరించాలని, లేనిపక్షంలో వాటి వల్ల ఏర్పడే ప్రమాదాలపై అవగాహన కల్పించాలని, అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం అధికారులతో చర్చించి అధికారుల నుండి ఎస్పీ సలహాలు స్వీకరణ చేసి అవసరాలకు అనుగుణంగా రోడ్డు ప్రమాదాల నివారణకు సంయుక్తంగా ఈ సందర్భంగా వ్యూహరచనలు చేశారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ సిహెచ్ సౌజన్య, డిసిఆర్బి సిఐ రామారావు, పిసిఆర్‌సిఐ భక్తవత్సల రెడ్డి, ఎస్‌బి 1 సీఐ వెంకటేశ్వరరావు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# బీసీ కాలనీలో తాళం వేసిన ఇంట్లో చోరీ

▶ 39 సవర్ల బంగారం, నగదు, సెల్‌ఫోన్లు చోరీ ▶ వివరాలు సేకరించిన క్లూస్టం





**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి పట్టణ శివారు ప్రాంతంలో గల బీసీ కాలనీలో తాళం వేసిన ఓ ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడి బంగారం, నగదు, సెల్‌ఫోన్లు చోరీ చేసిన సంఘటన శనివారం వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకుబిసి కాలనీకి చెందిన యనమల తిరుపతి, రజనికుమారి భార్యాభర్తలు. తిరుపతి మర్రిపాడు మండలం పోలిరెడ్డిపల్లి జడ్పీ ఉన్నత. రజనికుమారి దుత్తలూరు మండలం నందిపాడు ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారు. వారికి ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు కాగా కుమారుడు, చిన్నకుమార్తె ఇతర ప్రాంతాల్లో ఉన్నత విద్యనభ్యసిస్తున్నారు. ఈ క్రమంలో పెద్ద కుమార్తె జెస్సికాకు కౌన్సిలింగ్ ఉం డడంతో ఇంటికి తాళాలు వేసి అందరూ కలిసి గురువారం రాత్రి గుంటూరు వెళ్లారు. కౌన్సిలింగ్ అనంతరం శనివారం తెల్లవారుజామున 5.10 గంటలకు తిరిగి ఇంటికి వచ్చారు. ముందున్న గేటు తాళాలు తీసి ఇంట్లోకి వెళ్లగా ప్రధాన ద్వారం, స్టోరూమ్ తాళాలు ధ్వంసం చేసి బెడ్రూమ్ కిటికీ గ్రిల్ తొలగించి బీరువా తలుపులు తీసి ఉండడంతో చోరీ జరిగినట్లు గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న సీఐ ఎన్.వెంకటరావు, ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డిలు తన సిబ్బందితో హుటాహుటిన అక్కడికి చేరుకొని పరిశీలించి వివరాలు సేకరించారు. ఇంటి యజమానులతో కలిసి బీరువాను పరిశీలించగా అందులో ఉన్న 39 సవర్ల బంగారం, రూ.5వేలు నగద రెండు సెల్‌ఫోన్లు చోరీ చేసినట్లు గుర్తించారు. పోలీసుల సమాచారంతో క్లూసీం, డాగ్ స్క్వాడ్, సీసీఎస్ పోలీసు అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొన్నారు. నివాసంలో క్లూస్ టీం వేలిముద్రలు సేకరించగా డాగ్స్కాండ్ ఇంటి పరిసరాలను కలియ తిరిగింది. ఇంటి యజమాని ఇచ్చిన పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ సీఐలు అశోక కుమార్, సీతారామయ్య, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బోగోలులో ఎమ్మెల్యే దగుమాటి జన్మదిన వేడుకలు



**కావలి, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద టిడిపి బిజెపి, జనసేన శ్రేణులు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. టీడీపీ మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కటింగ్ కార్య క్రమం నిర్వహించి పేదలకు బట్టలను పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే కావ్య జన్మదిన సందర్భంగా కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో రావి విజయ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. బోగోల మండలం చెంచులక్ష్మిపురం లోని నాగులవరం ప్రాథమిక వ్యవసాయ సహ కార సంఘం కార్యాలయ ప్రాంగణంలో చిలక పాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేక్ కటింగ్ నిర్వహించి అనంతరం పేద ప్రజల కు దుప్పట్లో, సుమారు 300 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగులవరం పిఏసిఎస్ అధ్యక్షులు చిలపాటి వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్ వాయిల సుధా కర్, సొసైటీ డైరెక్టర్ లక్కాకుల మాధవరావు, మండల టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వర రావు, మండల బిజెపి అధ్యక్షులు వీరాల శ్రీనివాస్ యాదవ్, మాజీ అధ్యక్షులు నూకసాని, మండల ఐటీడీపీ అధ్య క్షులు గోచిపాతల సంజయ్, గడిపినేని నాగ రాజు, అర్వుత రాజ్ (మాక),పుచ్చకాయల రమేష్, బుద్దయ్య, మహిళ నాయకురాలు మల్లీ అరుణమ్మ, పులిలిందల వినోద్, గోసాల శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

# గుండ్లపాలెం సొసైటీలో ఘనంగా సహకార వారోత్సవాలు



## విద్యార్థులకు పుస్తకాలు, పాడ్లు పంపిణీ

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ పరిధిలోని గుండ్లపాలెం ప్రాథమిక వ్యవ సాయ సహకార పరపతి సంఘంలో శనివారం ఘనంగా సహకార వారోత్సవాలను నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సహకార అధికారి గుర్రప్ప, గుండ్లపాలెం సొసైటీ చైర్మన్ పముజుల ప్రదీప్, డిసిఎఓ తిరుపాల్ రెడ్డి, హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. ప్రతి ఏడాది నవంబర్ 14 నుంచి 21 వరకు సహకార వారోత్సవాలను నిర్వహించుకుం టున్నామన్నారు. విద్యార్థులకు పుస్తకాలు, పెన్ను లు ప్యాడ్లు పంపిణీ చేశారు. సహకార రంగాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని ఈ సంద ర్భంగా వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఈవో తుళ్లూరు మల్లి మల్లికార్జున, డైరెక్టర్లు కొండ సురేష్‌రెడ్డి, రాపూరు పెంచలయ్య, పలు వురు రైతులు సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఆత్మకూరు శాఖా గ్రంథాలయంలో శనివారం లైబ్రరియన్ ఓంకారం శ్రీనివాస రాజు ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనలో బాల సాహిత్యం, జీవిత చరిత్రలు, వ్యక్తిత్వ వికాస గ్రంథాలు, స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్, నవలలు, తెలుగు సాహిత్యం తదితర అంశాలకు సంబంధించిన పుస్తకాలు ఉంచబడినవి. ఈ పుస్తక ప్రదర్శన వారాంతం వరకు నిర్వహించబడుతుందని శ్రీనివాస రాజు తెలిపారు. వెస్ట్ హైస్కూల్ పీఈటీ సృజన పర్యవేక్షణలో విద్యార్థులు విచ్చేసి పుస్తక ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా లైబ్రేరియన్ శ్రీనివాసరాజు గ్రంథాలయంలో లభ్యమయ్యే వివిధ రకాల పుస్తకాలను గురించి విద్యార్థులకు వివరిస్తూ 17వ తేదీ ఏఎస్ పేటకు చెందిన నాణేల సేకరణకర్త ఎండీ వాయిజ్ సహకారంతో గ్రంథాలయంలో నాణేల ప్రదర్శన ఏర్పాటు చేయబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాఠకులు, విద్యార్థులు తదితరులు పాసల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర ర్యాలీ




**రాపూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని రాపూరు ఎంపీడీవో కార్యాలయంలో ప్రభుత్వ సిబ్బంది చేపట్టారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుండి స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర బ్యానర్ చేత పట్టుకుని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో భవాని మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా చేపట్టాలన్నారు. అంతకుముందు ఈ కార్యక్రమంపై రాష్ట్ర ప్రభుత్వం అందించిన సందేశాన్ని ఎంపీడీఓతో కలసి వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు సంయుక్తంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో రాపూరు సర్పంచ్ భూపతి జయమ్మ, తెలియజేసిన పార్టీ సీనియర్ నాయకులు తదితరులు వెంకటేశ్వర్లురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యర్రపగుంట గ్రామంలో ఎన్ఎస్ఎస్ యూనిట్



**కావలి, మేజర్‌న్యూస్ :** అల్లూరు మండలం రామకృష్ణ డిగ్రీ, పీజీ కాలేజీ ఆధ్వర్యంలో మండలంలోనీ యర్రపగుంట గ్రామంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ -1 తరపున స్పెషల్ క్యాంపు శనివారం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థులు ఏడు రోజుల పాటు గ్రామంలో వాలంటరీగా వ్యవహరిస్తూ పారిశుద్ధ్యంపై విద్యార్థుల డ్రాపోర్ట్స్ మీద పరిసరాల శుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పిస్తారని, గ్రామంలోనీ వారందరూ కూడా ఉపయోగించుకోవాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా బీద గిరిధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతా ఎన్ఎస్ఎస్ యొక్క ఆవశ్యకత గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆలేటి హరిప్రసాద్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సుధీర్ సింగ్, అధ్యాపకులు విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రెడ్‌క్రాస్ రాష్ట్ర పాలకమండలి సభ్యునిగా రవిప్రకాష్

**కావలి, మేజర్‌న్యూస్ :** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ పాలకమండలి సభ్యునిగా కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డాకారపు రవిప్రకాష్ ప్రమాణస్వీకారం చేశారు. రెడ్‌క్రాస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ ఎన్నికలు శనివారం విజయవాడలోని రెడ్‌క్రాస్ రాష్ట్ర కార్యాలయంలో జరిగాయి. రాష్ట్రంలోని అన్నీ జిల్లాల ప్రతినిధులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యుల ప్రమాణస్వీకారం, అనంతరం రాష్ట్ర పదాధికారుల ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా నూతనంగా చైర్మన్‌గా ఎన్నికైన వైడి రామారావు మాట్లాడుతూ.. రవిప్రకాష్ సుదీర్ఘ కాలంగా రెడ్‌క్రాస్ ఉద్యమంలో పాల్గొంటూ, 1998 నుండి కావలి రెడ్‌క్రాస్ కార్యదర్శిగా, చైర్మన్‌గా, జిల్లా కార్యవర్గ సభ్యునిగా పలు బాధ్యతలు నిర్వహించడంతోపాటు కావలి లాంటి చిన్న పట్టణంలో ఆధునిక రక్తకేంద్రం తదితర సేవలు ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేసారని, రక్తకేంద్రం నిర్వహణ, రక్తదాతల సమీకరణలో అత్యంత అనుభవం కలవారని, ఆయన సేవలను నూతనంగా ఏర్పడిన జిల్లాల చైర్మన్లు వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రవిప్రకాష్




మాటాడుతూ.. తనకు మూడవ పర్యాయం రాష్ట్ర పాలకమండలి సభ్యునిగా నెల్లూరు జిల్లా నుండి ఎంపిక చేసిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాకు, తన పేరు సూచించిన జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ వాకాటి విజయకుమార్‌రెడ్డి, జిల్లా పాలకమండలి సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యం : ఎంపీడీఓ శ్రీనివాసులు రెడ్డి




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం వింజమూరు పట్టణంలోని వ్యక్తిగత శుభ్రత పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్క విద్యార్థి వ్యక్తిగత శుభ్రతపై అవగాహన పెంపొందించుకోవాలని, తద్వారా చుట్టుపక్కల పరిసరాలు కూడా పరిశుభ్రతగా ఉంటా యన్నారు. చేతులను శుభ్రంగా కడుక్కోవడం, గోర్లను కట్ చేసుకోవడం, తలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన మానసిక ఉల్లాసం పెంపొందించుకోవచ్చు అన్నారు. అదేవిధంగా బహిరంగ మలవిసర్జన పరిసరాలను అపరిశుభ్రంగా ఉంచడం చేయకుండా ఉండాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత ఉన్నట్లయితే మన ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ పరిసర పరిశుభ్రతలను కూడా. కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి మూడో శనివారం మంచి మంచి ప్రణాళికలతో కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు ఎంపీడీవో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రామారావు, ఎంఈఓ మధుసూదన్ రెడ్డి నాయకులు మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి కోడూరు నాగిరెడ్డి గురజాల వెంకటరమణయ్య ఎగినేని శ్రీనివాస్ నాయుడు చేబ్రోలు వసంతరావు కటకం ప్రసన్నకుమార్ గుణ్ణం శ్రీనివాసులురెడ్డి ఉపాధ్యాయులు, విద్యార్థులు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామికి మండల పూజలు

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు వేదాయపాలెంలో వేంచేసి ఉన్న వేద శాస్త్ర శ్రీ స్వామి అయ్యప్ప స్వామి వారి కేరళ సాంప్రదాయ వార్షిక మండల పూజలు నవంబర్ 17వ తేదీ నుంచి డిసెంబర్ 27వ తేదీ వరకు జరుగుతాయని, అధ్యక్షులు గూడల శేషగిరిరావు తెలిపారు. శని వారం ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మండల పూజ ఉత్స వాలకు సంబంధించి ఆదివారం నవంబర్ 16వ తేదీ సాయంత్రం ఏడు గంటలకు ధ్వజరోహణం తదుపరి పవిత్ర పదునెట్టు పడిపూజ జరుగుతుం దన్నారు. నవంబర్ 17వ తేదీ సోమవారం నుంచి డిసెంబర్ 27వతేదీ వరకు మండల పూజలు ప్రతిరోజు శ్రీ అయ్యప్ప స్వామి వారికి కేరళ సాంప్రదాయ తంత్రులచే ఉదయం సుప్రభాత సేవ, పాలాభిషేకం, గణపతి హొమం, ఉషః పూజ, శ్రీ వేలి ఉత్సవం, నవ కళశాభిషేకం, ఉచ్ఛ పూజ, శ్రీ వేలి ఉత్సవం, సాయంత్రం మహా దీపారాధన,భగవతి సేవ, అత్తాళ పూజ, శ్రీ వేలి ఉత్సవం, పడి కర్పూరం, హరివరాసనం నిర్వహిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిరోజు అయ్యప్ప స్వాములకు మధ్యాహ్నం బిక్ష అన్నదానం రాత్రి బిక్షా కార్యక్రమాలు ఉంటాయని డిసెంబర్ 28వ తేదీ



అయ్యప్ప స్వామి వారి నగరోత్సవం నవాబుపేట శివాలయం నుంచి ప్రారంభమై అయ్యప్ప స్వామి వారి దేవస్థానం వరకు జరుగుతుందన్నారు. డిసెంబరు 29వ తేదీ స్వామివారికి ఆరట్టు ఉత్సవం (అయ్యప్ప స్వామికి కోనేటి స్నానం), ధ్వజావరోహణంతో మండల పూజలు ముగుస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గూడల శేషగిరిరావు, కోశాధికారి గడ్డం రత్నయ్య, బొగ్గుల మురళి మోహన్ రెడ్డి, అశోక్‌లు కరపత్రాలను ఆవిష్కరించారు. కావున అయ్యప్ప స్వామి భక్తులు మండల పూజా ఉత్సవాలలో పాల్గొని స్వామివారి కృపా కటాక్షములు పొందాలని అభ్యర్థించారు.

# ఎన్డీఏ కూటమి విజయానికి ఆనందోత్సవాలు

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి భారీ విజయం సాధించిన సందర్భంగా వింజమూరు మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆనందోత్సాహాలతో సంబరాలు నిర్వహించారు. మండల అధ్యక్షులు అంబటి ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించడం పట్ల వ్యక్తం చేశారు నరేంద్ర మోడీ నాయకత్వంలో బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించింది. నరేంద్ర మోడీ పరిపాలన విధానం బీహార్




ప్రజలకు నచ్చి ఏకపక్షంగా భారీ మెజార్టీతో బీహార్ ప్రజలు కూటమికి పట్టం కట్టారన్నారు. డబల్ ఇంజన్ సర్కారు వల్ల కలిగే లాభాలను ప్రజలు తెలుసుకొని ఈ విజయాన్ని అందించారు. నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షా జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా, బీహార్ ముఖ్యమంత్రి సారధ్యంలో ఈ విజయం అందించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గని రమణయ్య దాసరి ప్రసాద్ నాగేంద్ర కొండారెడ్డి మద్దూరి నాగేశ్వరరావు, ఇతర నాయకులు పాల్గొన్నారు,

## వీఆర్ మున్సిపల్ పాఠశాలను తనిఖీ : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ స్థానిక వీఆర్ మున్సిపల్ పాఠశాలను శనివారం తనిఖీ చేశారు. పాఠశాలలో జరుగుతున్న విద్యా బోధన, లాబ్ నిర్వహణ, తరగతి గదులు, విద్యార్థుల హాజరు, విద్యార్థుల యూనిఫామ్, పాఠశాల బస్సుల నిర్వహణ, మరుగుదొడ్లు, తాగునీటి వసతి, మధ్యాహ్న భోజనం, క్రీడా ప్రాంగణం తదితర అంశాలను కమిషనర్ పరిశీలించి ప్రధానోపాధ్యాయునికి వివిధ సూచనలు జారీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రావు, నగరపాలక సంస్థ ఈఈ రహమత్ జానీ, డీఈ రఘురాం, ఏఈ పవన్ కళ్యాణ్, ఏఓ వెంకట రమణ, వీఆర్ కాలేజ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రాజేంద్రప్రసాద్‌లు పాల్గొన్నారు.

## చికెన్ షాపుల ఏర్పాటుకు స్థల పరిశీలన



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు బంగ్లా సెంటర్ నందు చికెన్ షాపులు నిర్వహిస్తున్న దుకాణాలను హైవే రోడ్డు నిర్మాణ క్రమంలో భాగంగా తొలగించడం జరిగింది. అందులో భాగంగా వారికి వేరే చోట దుకాణాలకు స్థలం కేటాయించాలని ఉద్దేశంతో ఎంపీడీవో కే.శ్రీనివాసరెడ్డి సర్పంచ్ఎన్ సుజనా ఈవో కే రామారావు మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి నాయకులతో కలిసి స్థల పరిశీలన చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న ఖాళీ స్థలాన్ని పరిశీలించారు. దుకాణదారులు సమతించినట్లయితే ఆ ప్రదేశంలో దుకాణాలు ఏర్పాటు చేసుకునేందుకు అనుమతుల్ని ఇస్తుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కే.నాగిరెడ్డి, ఎమ్మెస్ నాయుడు, కెఎస్ నాయుడు, చేబ్రోలు వసంతరావు, గురజాల వెంకటరమణయ్య, ఇతర నాయకులు తదితరులు ఉన్నారు.

## బీజేపీ రూరల్ మండల అధ్యక్షుడిగా రాపూరు ప్రసాద్



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు శీపా రెడ్డి వంశీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూర్ గ్రామానికి చెందిన రాపూరు ప్రసాద్‌ని భారతీయ జనతా పార్టీ నెల్లూరు రూరల్ మండల అధ్యక్షుడిగా నియమించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు శీపా రెడ్డి వంశీధర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఫణి రాజ్, బీజేపీ నెల్లూరు రూరల్ మండల ఇన్‌చార్జ్ మొగరాల సురేష్, ఏపీఎస్ ఆర్టీసీ బిఎంఎస్ కార్యదర్శి వెంపులూరు శివాజీ గౌడ్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నెల్లూరు జిల్లా నాయకులు, నియోజకవర్గస్థాయి నాయకులు, మండల స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి : కమిషనర్

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** 'స్వచ్ఛ్ ఆంధ్ర - స్వర్ణాంధ్ర' కార్యక్రమం నిర్వహణలో భాగంగా నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిల నేతృత్వంలో శనివారం స్థానిక 19వ డివిజన్ రామలింగాపురం పార్కులో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక శ్రీ చైతన్య కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ముందుగా కమిషనర్ పార్కును సందర్శించిన స్థానిక ప్రజలు, విద్యార్థులతో గ్రీన్ ఆంధ్రప్రదేశ్ సాధన కోసం స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులు, ప్రజలందరూ అవగాహన పెంచుకోవాలని, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ తమ పరిధిలో మొక్కలను నాటి సంరక్షించాలని, మొక్కల పెంపకాన్ని ఆదర్శంగా చేపట్టాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నెల్లూరు నగరపాలక సంస్థ ఆరోగ్య అధికారి డాక్టర్ కనకాద్రి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శేషగిరిరావు, అడిషనల్ డైరెక్టర్ ఆర్టికల్చర్ నరసింహారావు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



# తెలుగు యువత, ఐ-టీడీపీ కమిటీలు సమర్థవంతంగా పనిచేయాలి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ నియమించిన తెలుగు యువత, ఐ-టీడీపీ అను బంధ కమిటీలు సమర్థవంతంగా పనిచేయాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నీలం మల్లికార్జున యాదవ్ సూచించారు. శనివారం మండల కేంద్రం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమి రెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కమిటీ వివరాలను ప్రకటిస్తున్నట్లు మీడియాకు తెలియజే శారు. మండల తెలుగు యువత అధ్యక్షుడు (రాగాల శివకృష్ణ) తుమ్మల శ్రీకాంత్ (వైస్ ప్రెసిడెంట్) కే.సునీల్ కుమార్ (వైస్ ప్రెసిడెంట్) నాసిన హేమంత్( ప్రధాన కార్యదర్శి) మేకల శివకుమార్, మక్కి శ్రీహరి, వేళ్ళపాలెం సతీష్ రెడ్డి( ఆర్గనైజింగ్ సెక్రటరీలు) దాసరి అచ్చయ్య, పట్టపు సురేంద్ర, ముత్తుకూరు సుధాకర్( కార్యదర్శులు) మండల ఐటీడీపీ అధ్యక్షుడిగా తిరుమల శెట్టి సతీష్ నాయుడు నియామకం అయినట్లు మండల పార్టీ అధ్యక్షుడు మీడియా సమావేశంలో వెల్లడించారు. అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలని తెలియ జేశారు. అన్ని కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని పార్టీని మరింతగా బలోపేతం చేయాలని పార్టీ అధ్యక్షులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మాచిరెడ్డి శ్రీధర్ రెడ్డి, నాయకులు ఏడుకొండలు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 72వ అఖిలభారత సహకార వారోత్సవాలు ప్రారంభం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** 72వ అఖిలభారత సహకార వారోత్సవాల కార్యక్రమాన్ని వింజ మూరులోని సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ సీఈవో మేకల రమణయ్య ఆధ్వర్యంలో ప్రారంభించారు. ముందుగా సహకార సంఘ జెండాను ఆవిష్క రించి వందన సమర్పణ గావించారు. సహకార ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సాధకాలుగా సహకార సంఘాల ను తీర్చిదిద్దడానికి ప్రభుత్వం సహకార శాఖ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందని తెలిపారు. ఈ వారోత్సవాలు ఈనెల 14వ తేదీ నుండి ప్రారంభం అయ్యాయని వారు అన్నారు. 15వ తేదీన పరిశోధన, శిక్షణ సహకార విద్య సంస్కర ణలకై త్రిభువన్ సహకార విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయడం 16వ తేదీన సహకార సంస్థల ద్వారా గ్రామీణ అభివృద్ధిని బలోపేతం చేయడం 17వ తేదీన భారత సహకార సంస్థలకు పర్యావ రణ వ్యవస్థీకృత ప్రణాళిక కూడిన సహకార విధా నం 18వ తేదీన సహకార వ్యవస్థ ద్వారా యువత మహిళలు, బలహీన వర్గాల సాధికారత 19వ తేదీన పర్యావరణ ఆరోగ్య హరిత శక్తి డిజిటల్ ప్లాట్ ఫామ్ వంటగది వంటి సాధ్యమైన అభివృద్ధి చెందుతున్న రంగాలలో సహకార సంస్థలను విస్తరించడం 20వ తేదీన ప్రపంచ పోటీ తత్వానికి దీటుగా సహకార వ్యాపారాల నమూనాలు వంటి కార్యక్రమాలు ఉంటాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుక్కాపురం ఉపసర్పంచ్ కాటం రమణారెడ్డి, పట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి, వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు ఎం.శ్రీనివాస నాయుడు, కేవస్ నాయుడు, గురజాల వెంకటరమణయ్య, గాలి రామ్మోహన్ నాయుడు, ఏగినేని శ్రీనివాసులు నాయుడు, సొసైటీ కార్యాలయ సిబ్బంది ఎం.శ్రీనివాసులురెడ్డి, శ్రీదేవి తదితరులు ఉన్నారు.

## పాఠశాల ఆవరణంలోని ముళ్ళ చెట్ల తొలగింపు



**కావలి, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం ఇబ్రహీంపేటలోని భవిత కేంద్రం వద్ద జంగిల్ తొలగించేందుకు దాత ఇందుపూరు రామ్మోహన్‌రెడ్డి ముందుకు వచ్చారు. భవిత కేంద్రం సమీపంలో తరచూ విష సర్పాలు సంచరించడంతో సహిత ఉపాధ్యాయులు కళ్యాణి, కాత్యాయిని మండల అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అధికారులు స్పందించడంతో దాతలు ముందుకు వచ్చారు. కోవూరుపల్లికి చెందిన రామ్మోహన్ రెడ్డి తన సొంత నిధులు వెచ్చించి జెసిబి సహాయంతో శనివారం ముళ్ళ చెట్లను తొలగించారు. పాఠశాల సమస్య తమ దృష్టికి రావడంతో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి జన్మదిన సందర్భంగా పాఠశాల ప్రాంగణాన్ని వ్యక్తిగత నిధులతో శుభ్రపరచానాని తెలిపారు. తాను పార్టీలకు అతీతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని ఆయన తెలిపారు.

## పర్యావరణం పరిరక్షణకు మొక్కలు పెంచాలి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** పర్యావరణం పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు పెంచాలని మండల విద్యాశాఖ ఉన్నతాధికారి మధుసూదన్ అన్నారు. శనివారం దమ్మాయిపాలెం జడ్పీ హైస్కూల్ నందు స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమాన్ని ప్రభుత్వ అధికారులు నిర్వహించారు. స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమం గురించి ఎంపీడీఓ నాగమణి వివరించారు. ఉపాధ్యాయులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల వినియోగం సమాజానికి హానికరం

▶ లోక్‌అదాలత్ సభ్యులు మాలకొండారెడ్డి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** సమాజంలో మాదకద్రవ్యాల వినియోగం మానవాళికి ప్రమాదకరమని లోక్‌అదాలత్ సభ్యులు ఎం.మాలకొండ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత మాదకద్రవ్యాల వినియోగ నిషేధ చట్టంపై అవగాహన పెంచుకొని ఆరోగ్యంగా ఎదగాలని కోరినారు సమా జంలో యువత నల్ల ముందు గంజాయి బ్రౌన్ షుగర్ వంటి మత్తు పదార్థాలను సేవించడం వలన యువత నిర్వీర్యం అవుతుందని ఆవేద వ్యక్తం చేశారు. వివేకానందుని బోధనల ప్రకారం ఉక్కు నరాలు ఇనుప కండరాలు కలిగిన ఆరోగ్యవంతమైన యువత ఈ సమాజానికి అవసరమని పేర్కొన్నారు. ఈ మత్తు పదార్థాలు సేవించడం వలన జరిగే దుష్ఫలితాలపై యువతకు అవగాహన పెంచాలని పౌరు సమాజాన్ని కోరారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

# పుస్తక పఠనం జ్ఞానానికి మూలం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** పుస్తక పఠనంతో అమితమైన జ్ఞానాన్ని సంపాదించుకోవచ్చని గ్రంథాలయాధికారి జ్యోతి కొండయ్య తెలిపారు. వింజమూరులోని శాఖ గ్రంథాలయ ఆధ్వర్యంలో 58వ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా రెండవ రోజు పుస్తక పఠన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పుస్తక పఠనంతో అమితమైన జ్ఞానాన్ని పొందవచ్చని తెలిపారు. మేధావులందరూ గ్రంథాలయాలకు మైళ్ల దూరం నడిచి వెళ్లి గ్రంథాలను చదివి అపార జ్ఞానాన్ని పొంది మేధావులయ్యారన్నారు. అదేవిధంగా నేటి నుండే విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగపరుచుకుని గ్రంథాలయాలలోని అతి విలువైన పుస్తకాలను అలాగే జాతీయ నేతల జీవిత చరిత్రలను చదివి వారు ఆచరించిన మార్గాన్ని అనుసరించినట్లయితే గొప్పవారయ్యే అవకాశం ఉందన్నారు. పుస్తకం సమస్త విజ్ఞానానికి మూలమై అలాంటి పుస్తకాలు మనకు ఎంతో ఉపయోగకరమన్నారు. అందుకే గాంధీ చిరిగిన చొక్కా అయినా తొడుక్కో ఒక మంచి పుస్తకం కొనుక్కో అని తెలియజేయడంతో ఆ పుస్తకానికి విలువ ఎంత ఉందో అర్థమవుతుందన్నారు. కావున విద్యార్థులు ఇప్పటినుండే పుస్తక పఠనానికి ప్రాముఖ్యతను ఇచ్చి తగిన జ్ఞానాన్ని పొంది ఉత్తమ విద్యార్థులుగా మెలగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉన్నారు.

# నారాయణ కళాశాలలో ఉచిత మెగా వైద్య శిబిరం






**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నారాయణ విద్యాసంస్థల హ్యూమన్ రిసోర్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నారాయణ మెడికల్ కళాశాల, హాస్పిటల్ వారి సౌజన్యంతో నగరంలోని ధన లక్ష్మీపురం నందుగల నారాయణ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ఆవరణలో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని నారాయణ విద్యా సంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ప్రారం భించి ఉచిత వైద్య సేవలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నారాయణ విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు సిబ్బం దికి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తమ వద్ద చదివే విద్యార్థులు, విధులు నిర్వహించే ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామన్నారు. నేడు ధనలక్ష్మీపురం నారాయణ రెసిడెన్షియల్ జూని యర్ కళాశాలలో ఏర్పాటు చేసిన వైద్య శిబి రంలో కంటి వైద్య విభాగం దంత వైద్య విభాగం జనరల్ ఫిజీషియన్ తదితర విభాగాలకు చెందిన వైద్య నిపుణులు పాల్గొని, విద్యార్థులకు సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులకు ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్ర త్తలను వివరించి అవగాహన కల్పించార న్నారు. అలాగే అవసరమైన మందులను ఉచితంగా అందజేయడం జరిగిందన్నారు. డీజీఎం మహేష్, ఏజీఎం బాలకృష్ణారెడ్డి, డీన్ విజయ భాస్కర్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ.. నారాయణ విద్యా సంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ పొంగూరు నారా యణ సహకారంతో, జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి సూచనల మేరకు ఉచిత వైద్య శిబిరాన్ని హెచ్ఆర్ విభాగం వారు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. వైద్యులు ఎంతో చక్కగా విద్యార్థులకు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలు వైద్య నిపుణులు, ప్రిన్సిపాల్ వాసు బాబు, ఏఓ శ్రీనివాసులురెడ్డి, హెచ్ఆర్ మస్తానయ్య, సుభాష్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# చలో రాజధాని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకన చేసేందుకు చేస్తున్న కుట్రలకు వ్యతిరేకంగా ఈనెల 20న యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించే చలో రాజధాని కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలనిఆ సంఘ జిల్లా అధ్యక్షులు హజరత్తయ్య పేర్కొన్నారు. ఆయన శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో విద్యుత్ ఉద్యో గులతో సమావేశం నిర్వహించారు. ఈ దర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామ న్నారు. 2014లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎలక్ట్రికల్ అమైన్మెంట్ అమలులోకి తీసుకొచ్చార న్నారు. ఏపీ వ్యాప్తంగా 27 లక్షల మంది విద్యుత్ ఉద్యోగులు పనిచేస్తున్నారన్నారు. ఈ అమైన్ మెంట్ చట్ట రూపం దాలిస్తే విద్యుత్ రంగంలో పెను మార్పులు సంభవిస్తాయన్నారు. విద్యుత్ రంగాన్ని కేంద్ర ప్రభుత్వం నూరు శాతం ప్రైవేటు పరం చేసేందుకు కంకణం కట్టుకున్నదన్నారు. మూడు రంగాల్లో ప్రైవేటు పరం చేయాలని చూస్తున్నా దన్నారు. ఇప్పటికే కేంద్రపాలిత ప్రాంతాల్లో ప్రైవేటీకరణ జరిగిందన్నారు. విద్యుత్ ప్రైవేటీకరణను కలిసికట్టుగా వ్యతిరేకించి కాపాడుకోవాలన్నారు. ఈ సమావేశంలో వివిధ సంఘ నాయకులు విజయరామిరెడ్డి, ఓంకార్, రమణారెడ్డి, అలీ అహ్మద్, కాకు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 5న సాగునీటి విడుదలకు చర్యలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గండిపాలెం పొన్నెబోయిన చెంచురామయ్య జలా శయ ఆయకట్టుపరిధిలోని రైతులకు ప్రధాన కాలువల ద్వారా డిసెంబర్ 5న సాగునీటివి అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జల వనరుల శాఖ డీఈ కందుకూరి చంద్రమౌళి, జలశయ చైర్మన్ అడుసుమల్లి వెంకట సుబ్బయ్యలు పేర్కొన్నారు. శనివారం వారు జలాశయ ఆవరణలో ఆయకట్టు పరిధిలోని రైతులు, డిస్ట్రిబ్యూటరీల అధ్యక్షులు, సభ్యులతో సమావేశం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ.. గత నెలలో తుఫాను ప్రభావం కారణంగా కురిసిన వర్షాలకు జలాశయంలో ప్రస్తుతం 25 అడుగుల మేర నీటిమట్టం ఉందన్నారు. ప్రాజెక్టు పరిధిలో కుడి, ఎడమ, ప్రధాన కాలువల కింద 16 వేల ఎకరాల ఆయకట్టు ఉందన్నారు. ప్రస్తుతం నిల్వ ఉన్న నీటితో 5,600 ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉందన్నారు. రైతులు మెట్ట పంటలను సాగు చేసుకోవాలన్నారు. అందరూ వరి పంట సాగు చేస్తే ఉన్న నీరు సరిపోదు అన్నారు. జలాశయ పరిధిలోని కాలువల్లో చెట్ల తొలగింపు కూడికతీత మరమ్మత్తులకు 14 పనులు మంజూరైనాయన్నారు. వీటి విలువ రూ74లక్షలు ఉంటుందన్నారు.ఆయా డిస్ట్రిబ్యూటర్ల పరిధిలో సాగునీటి సంఘాల ఆధ్వర్యంలో ఈ పనులను ఈ నెల చివరి నాటికి పూర్తి చేయాలన్నారు. గతంలో చేసిన పనులకు త్వరలో బిల్లులు మంజూరు అవుతాయన్నారు. పనులు పూర్తి చేయకపోతే నిధులు వెనక్కి వెళ్తాయి అన్నారు. కాలువల ద్వారా వచ్చే నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోని పంటలను కాపాడు కోవాలన్నారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఏఈలు వేణు, సురేష్, జలాశయ కమిటీ వైస్ చైర్మన్ కుమ్మితి రమణారెడ్డి, వికేపాడు మాజీ జెడ్పిటిసి సభ్యులు బోగినేని శ్రీనివాసులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కావలిలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర ర్యాలీ




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో పరిశుభ్ర కావలి నియోజక వర్గం ప్రజలందరూ కట్టుబడి ఉండాలని కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించారు. ర్యాలీ ప్రారంభో త్సవంలో సిబ్బంది చేత స్వచ్ఛంద ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతిరోజు కొంత సమయాన్ని కేటాయించుకోవాలని, ప్రభుత్వ లక్ష్యం మేర కు ప్రతి ఒక్కరు స్వచ్ఛత కార్యక్రమాల కొరకు శ్రమదానం చేసి పరిశుద్ధ ఆంధ్రప్రదేశ్ సాధించడానికి అందరూ సహకరించాలని కోరారు. ప్రతి వక్కరు సామూహిక పరిశుభ్రత ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో కావలి మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది, సానిటరీ సెక్రటరీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వివాహ వేడుకలకు హాజరైన విజయభాస్కర్ రెడ్డి



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్ న్యూస్ :** టీడీపీ ముఖ్య నేత గూడూరు శ్రీధర్ రెడ్డి, గిరిజా దంపతుల కుమార్తె వినీతరెడ్డి, వినీత్ రెడ్డిల వివాహ వేడుకకు నారాయణ విద్య సంస్థల జిఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి హాజ రయ్యారు. శనివారం నగరం లోని ఎంసీఎస్ కళ్యాణ మండ పంలో వైభవంగా జరిగిన ఈ వివాహ మహోత్సవానికి హాజరైన వేమిరెడ్డి నూతన వధూవరులను నిండు నూరేళ్లు ఆయురారోగ్య ఐశ్వర్యాల తో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ముఖ్య నేతలు పావురాల రమేష్, వంశీధర్ రెడ్డి, కెవిడివి ప్రసాద్ రెడ్డి, ఊటుకూరు చంద్ర, పలువురు టీడీపీ నాయకులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ సేవా శిబిరానికి అభినందనలు



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం మండలం ఎర్రగుంటలో విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ యూనిట్-4 ఆధ్వర్యం లో ఈ నెల 8 నుండి 14 వరకు నిర్వహించిన ప్రత్యేక శిబిరం విజయ వంతంగా ముగిసింది. శిబిరం ముగింపు సందర్భంగా వెంకటాచలం ఎంపీడీవో బి.కల్పన యూనిట్-4 బృందానికి ప్రశంసాపత్రం అంద జేశారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బి.వెంకట్ సుబ్బారెడ్డి మార్గదర్శ కత్వంలో వాలంటీర్లు ఆరోగ్య అవగాహన, పరిశుభ్రత, పర్యావరణ పరి రక్షణ, విద్యా చైతన్యం వంటి పలు సేవా కార్యక్రమాలు గ్రామంలో నిర్వహించారు. సమాజ సేవ పట్ల విద్యార్థులు చూపుతున్న కట్టుబాటును ప్రశంసిస్తూ ఎంపీడీవో అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు లింగరాజు, గణేష్, దిలీప్, కిరణ్ పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ డీఈఈగా సుధీర్ చౌదరి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి విద్యుత్ సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా శనివారం కొణిదెల సుధీర్ చౌదరి బాధ్యతలు చేపట్టారు. ఈయన నెల్లూరు విద్యుత్ శాఖవిజిలెన్స్ విభాగంలో ఏఈగా పనిచేస్తూ పదోన్నతిపై ఇక్కడ నియమించబడ్డారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ వినియోగదారులకు అందుబాటులో ఉండి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తారు అన్నారు. మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు.

# ఆర్ఎస్ఆర్‌లో ఎంటర్ ప్రెన్యూర్షిప్ పై ప్రత్యేక సదస్సు

**కావలి, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం కడనూతల రామిరెడ్డి సుబ్బ రామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల నందు శనివారం జాతీయ ఎంట్ర ప్రెన్యూర్షిప్ దినోత్సవాన్ని పురస్కరించుకొని 'రీసెంట్ ట్రెండ్స్ ఇన్ ఎంటర్ ప్రెన్యూర్షిప్ ఇన్ ఇండియా' అనే కార్యక్రమం మీద ప్రత్యేక సదస్సు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పీవీఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి బీటెక్ విద్యార్థినీ విద్యార్థులు ఉద్యోగిగా కాకుండా ఉద్యోగాలు సృష్టించేవాళ్లుగా ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య రిసోర్స్ పర్సన్‌గా సీనియర్ ఆధ్యాపకులైన డాక్టర్ ఐ.మాల్యాద్రి రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థిని విద్యార్థులు వారి వారి నూతన ఆలోచనలతో, క్రియేటివిటీతో, ఇన్నోవేషన్‌లతో కొత్త కొత్త వస్తువులను, సేవలను, ఐడియాలజిని అభివృద్ధి చేసి ఎంటర్ ప్రెన్యుర్స్ గా ఎదిగి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వాలు యంగ్ ఎంటర్ ప్రెన్యుర్స్‌కి రకరకాల ప్రోత్సాహాలు అయినటువంటి ముద్ర లోన్స్, స్టార్టప్ లోన్స్, మేకింగ్ ఇండియా పేర్లతో ఆర్థిక సహాయాన్ని అందిస్తూ



ఉందని, దాన్ని సద్వినియోగం చేసుకొని దేశ జీడీపీ కోసం మీ వంతు తోడ్పడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆర్‌వి రమణారెడ్డి, ఐఐసీ ఉపాధ్యక్షులు డాక్టర్ పి.బృందావని, కన్వీనర్ ఎస్.ఎజ్రా సభ్యులు ఎస్వీ మౌలిక అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కిడ్నీ వ్యాధితో మృతి చెందిన కుటుంబానికి ఎమ్మెల్యే చేయూత



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం, గుండెమడగల గ్రామానికి చెందిన బత్తల వనయ్య కిడ్నీ వ్యాధితో మృతి చెందడంతో, వారి కుటుంబానికి ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అండగా నిలిచారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గుండెమడగల తెలుగుదేశం పార్టీగ్రామ కమిటీ అధ్యక్షులు గాలి రామ్మోహన్ నాయుడు, ప్రముఖ బిల్డర్ గాలి రఘురామ నాయుడుతో కలిసి శుక్రవారం వనయ్య నివాసానికి వెళ్లారు. వారు కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం, ఎమ్మెల్యే సురేష్ అందించిన రూ.5వేల రూపాయలు, రామ్మోహన్ నాయుడు రూ.5వేల రూపాయలు, రఘురామ నాయుడు రూ.5వేల రూపాయలు కలిపి కబాధిత కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ.15వేలు అందజేశారు. ఈ సందర్భంగా తమకు కష్టకాలం లో అండగా నిలబడి, ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు గాలిరామ్మోహన్ నాయుడు గాలి రఘురాం నాయుడుకు గ్రామస్తులు, వనయ్య కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# డౌన్ టౌన్ ఫ్రైడ్ చికెన్ అవుట్ లెట్‌ను ఆదరించండి

**టీడీపీ నేత గిరిధర్ రెడ్డి, హోటల్స్ అసోసియేషన్ ప్రతినిధి కృష్ణారెడ్డి**

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని స్థానిక మాగుంట లేఔట్ ప్రాంతంలో నిర్వాహకులు (వ్యాపార భాగస్వాములు) రియాజ్, జగన్‌లు నూతనంగా స్థాపించిన డౌన్ టౌన్ ఫ్రైడ్ చికెన్ అవుట్ లెట్‌ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, హోటల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అమరావతి కృష్ణారెడ్డి శనివారం లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇప్పటివరకు నెల్లూరు నగరంలో ఎన్నో హోటల్స్, బేకరీలు ఉన్నప్పటికీ అధునాతన సదుపాయాలతో, నూతన వెరైటీలతో, సింహపురి ఆహార ప్రియులకు రుచికరమైన ఐటమ్స్ ను అందించేందుకు డౌన్ టౌన్ ఫ్రైడ్



చికెన్ మూడవ అవుట్ లెట్ మన మాగుంట లేఔట్‌లో స్థాపించడం జరిగిందని నిర్వాహకులు వివరించడం జరిగిందన్నారు. సింహపురి ప్రియులు డౌన్ టౌన్ ఫ్రైడ్ చికెన్ అవుట్ లెట్ రుచులను ఆస్వాదించాలని యాజమాన్య భాగస్వాములు రియాజ్, జగన్ కోరారు.

## 12 రోజుల నుంచి మున్సిపల్ కార్మికులు నిరసన



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మున్సిపల్ కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, వారి బిడ్డలకు ఉద్యోగాలు ఇవ్వాలని, సమ్మె కాలపు జీతాలు ఇవ్వాలని, చనిపోతే ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద చేస్తున్న నిరసన ధర్నా 12వ రోజుకి చేరింది. ఈ సందర్భంగా సిఐటియు రూరల్ అధ్యక్షులు ఎం.సుధాకర్ మాట్లాడుతూ.. గత 12 రోజుల నుంచి మున్సిపల్ కార్మికులు నిరసన తెలియజేస్తుంటే అధికారులు కానీ ప్రభుత్వంగానే స్పందించకపోవడం శోచనీయం కరోనా కష్టకాలంలో మున్సిపల్ కార్మికులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఫణంగా పెట్టి ప్రజలకు సేవలు అందించిన మున్సిపల్ కార్మికులకు నేడు వారిని పట్టించుకోకపోవడం అన్యాయం కరోనాకాలంలో వారి సేవలను కొనియాడిన అధికారులు ప్రజాప్రతినిధులు ఇప్పుడేమయ్యారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కరోనా కాలంలో మున్సిపల్ కార్మికులు ఫ్రంట్ లైన్ వారియర్‌గా చెప్పిన పాలకులు ప్రస్తుతం వీరి సమస్యలను విస్మరించడం శోచనీయం వెంటనే అధికారులు పాలకులు మంత్రులు స్పందించి వీరి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించేందుకు కృషి చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. లేకపోతే ఆందోళన ఉదృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పై అవగాహన

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి పట్నంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంఈఓ వెంకటేశ్వర్లు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి మూడో శనివారం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ఇంటి పరిసరాలు విధులు పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి వ్యాధులు దరిచేరవన్నారు. వారంలో ఒకరోజు ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ జగన్నాథం, పంచాయతీ ఈవో కరీముల్లా, హెచ్ఎం శ్రీనివాసులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వివాహానికి హాజరైన రాజ్యసభ సభ్యులు బీద



**కావలి, మేజర్‌న్యూస్ :** పట్టణంలో ముసునూరు 17వ వార్డు కమ్మ పాలెం సంబంధించిన చిన్న వెంకయ్యబి తిరుపతమ్మ దంపతుల కుమార్తె వివాహం సందర్భంగా వారి ఆహ్వానం మేరకు శనివారం వారి నివాసానికి వచ్చి కుమార్తెను ఆశీర్వదించి దీవించి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్రావు, నెల్లూరు పార్లమెంటు తెలుగు రైతు ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరి నాయుడు, షేక్. మౌలాలి తదిరులు పాల్గొన్నారు.

## ఇనమడుగులో స్వఛ్చాంధ్ర ర్యాలీ




**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వఛ్చాంధ్ర ప్రోగ్రాంను ఇనమడుగులోని హోమియో డాక్టర్ కరుణాకర్ ప్రాదమిక పాఠశాల విధ్యార్ధులతో కలిసి నిర్వహించడం జరిగింది. విధ్యార్ధులందరు ర్యాలిగా బయలుదేరి వీదుల్లో నినాదాలతో చైతన్యం తీసుకోచ్చేదిశగా ప్రయత్నం చేశారు. డాక్టర్ కరుణాకర్ విధ్యార్ధులకు, అక్కడ ఉన్న ప్రజలకు బహిర్గత లేదా ఆరుబయల మల మూత్ర విసర్జన చెయ్యడం వలన వచ్చే సమస్యలను వివరించారు. వారందరి చేత మేము బహిర్భూమి మల మూత్ర విసర్జన చెయ్యం అని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామని వ్యక్తిగత శుభ్రతని పాటిస్తామని ప్రతిజ్ఞ చెపించారు. అలానె స్కూల్ టాయిలెట్‌లు శుభ్రముగా ఉంచుకోవాలని సూచించడమె కాదు పరిసరాలలోని చెత్త అంతా శుభ్రపరిచె కార్యక్రమాన్ని చెపట్టారు. అలానె హాస్పిటల్ పరిసరాలను, టాయిలెట్లను శుభ్రపరిచారు వచ్చిన రోగులందరికి కూడా వివరించారు. ప్రతి ఇంటిలో టాయిలెట్ ఉండాలి అందుకు ప్రభుత్వం చెస్తున్న కృషిని, సహాయాన్ని వివరించారు. జై స్వఛ్చాంధ్ర స్వర్ణాంధ్ర నినాదంతో అందరిని చైతన్యపరచడం జరిగింది.

## మహాత్మా గాంధీ నగర్ నందు రచ్చబండ కార్యక్రమం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గం, 29వ డివిజన్ మహాత్మా గాంధీ నగర్ నందు రచ్చబండ కార్యక్రమం నిర్వహించి ప్రజా ఉద్యమం సంతకాల సేకరణ కార్యక్రమం 29వ డివిజన్ నాయకులు, కార్యకర్తలతో కలిసి సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ అనుబంధ సంఘాల అధ్యక్షులు, డివిజన్ ఇన్‌చార్జులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాడవాడలా ఎమ్మెల్యే కావ్య జన్మదిన వేడుకలు

● **పేదలకు అన్నదానం వస్త్రాలు పంపిణీ**



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం కావలి పట్టణంలోని పలుచోట్ల ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ప్రతి కార్యక్రమానికి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హాజరయ్యారు. అనంతరం అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొని వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరంక్రాస్‌లో రక్తదానం స్థానిక బ్రిడ్జి సెంటర్లో జనసేన నాయకులు సిద్దు ఆధ్వర్యంలో భారీగా అన్నదానము దుప్పట్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. బొంత శ్రీనివాస్ యాదవ్ ప్రత్యేకంగా బీసీ నాయకుల తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కావలి పట్టణంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది కూడా హాజరై ఎమ్మెల్యే కావ్యకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కావలి మున్సిపల్ కమిషనర్, సిబ్బంది పాల్గొని వారు కూడా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అధిక సంఖ్యలో మహిళలు ప్రత్యేక ఆశీర్వాదాలు వారికి అందించారు.

# నారాయణ కాలేజీలో.. చిల్డ్రన్స్ డే వేడుకలు




**నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :** నగరంలోని అరవింద నగర్‌లో ఉన్న నారాయణ ఐఐటి జూనియర్ కళాశాలలో చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. జీఎం విజయభాస్కర్‌రెడ్డి సూచనలు మేరకు ఈ వేడుకలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కళాశాల డీన్ సుధాకర్ రెడ్డి, ఏజీఎం గురవయ్య, ప్రిన్సిపాల్ జయరామ రావు మాట్లాడుతూ.. పిల్లలకు కల్చరల్ యాక్టివిటీ ద్వారా మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. చదువులో ఒత్తిడి తగ్గి విద్యార్థులకు మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రస్తుతం ఎంతో అవసరమన్నారు. దానిని దృష్టిలో పెట్టుకొని తమ అరవింద్ నగర్ బ్రాంచ్‌లో విద్యార్థులకు సాంస్కృత కార్యక్రమాలు నిర్వహించమన్నారు. అలాగే కాలేజీ లో రెగ్యులర్ అటెండెన్స్ వున్నవారికి, క్లాస్ వారీగా ఎవరైతే టాపర్స్‌గా వున్నా వారికీ ప్రోత్సాహక బహుమతులు అందించామన్నారు. విద్యార్థుల తల్లితండ్రులు నమ్మకాన్ని నిలబడతమ్మన్నారు. అందుకే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, కాలేజీ సిబ్బంది తదీతరులు పాల్గొన్నారు.





# ఏజీపీ గ్యాస్ పైప్ లైన్‌లపై తవ్వకాలు నిషేధం




**నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలో గ్యాస్ పైప్ లైన్స్ ఆటో నగర్ ఇండస్ట్రియల్ నుండి ఏజీపీ మాల్ వరకు వేసి ఉన్నాయి. తదితర ప్రాంతాల్లో గ్యాస్ పైప్ లైన్లు ఉన్నాయని దీనిపై అవగాహన లేని వ్యక్తులు గ్యాస్ పైప్ లైన్‌పై తవ్వకాలు చేపడుతున్నారు. దాని వల్ల గ్యాస్ లీక్ అయ్యి ఆస్తి నష్టం తో పాటు ప్రాణ నష్టం జరిగే అవకాశం చాలా ఉంది. కావున పత్రికా ముఖంగా, ప్రజలంధరికి తెలియజేయడమేమనగా.. గ్యాస్ పైపు లైన్లపై జేసీబీలతో, డిగ్గర్లతో, ఇతర యంత్రాలతో తవ్వకాలు చేపట్టే ముందు ఏజీపీ యాజమాన్యానికి ముందుగా సమాచారం తెలియజేయాలని పలు మార్లు హెచ్చరిస్తున్నప్పటికీ ఇటీవల ఏపీఐఐసీ ఆటోనగర్ ప్రాంతంలో డ్రెయినేజ్ మరమ్మతులు చేస్తూ ఎటువంటి ముందస్తు సమాచారం తెలియజేయకుండా గ్యాస్ పైప్ లైన్ పైతవ్వకాలు జరిపి ఆస్తినష్టం కలిగించిన విషయంపై ఏజిపి గ్యాస్ కంపెనీ యాజమాన్యం చర్యలు తీసుకోవడం జరిగింది. దయచేసి గ్యాస్ పైపులైన్లకు దగ్గరగా తవ్వకాలు, మర్మతులు చేపట్ట దలచినవారు ఏజీపీ యాజమాన్యం టోల్ ఫ్రీ నెంబర్ 1800 2022 999, 7200108123కు ముందుగా సమాచారం అందించి ప్రమాదాల నియంత్రనకు అందరు సహకరించాలని కోరుతున్నామని తెలియజేశారు.

# నగరమంతా సీసీ రోడ్లు



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు నగరంలోని 40వ డివిజన్‌లో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు సంబంధించి నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులకు శనివారం నగర డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ శంకుస్థాపన చేసారు. మంత్రి నారాయణ ప్రతి పనికి ఒక టైం లైన్ ఇచ్చి నాణ్యత ప్రమాణాలతో పని జరగాలని ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. రాబోవు వారం రోజులలోనే ఈ సీసీ రోడ్డు పని పూర్త చేసి అదే విధంగా ఆర్చిని కూడా పూర్తి చేయమని మంత్రి నారాయణ, కాంట్రాక్టర్‌కు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. నెల్లూరు నగర నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. జూన్ 12వ తేదీ 2026 అంటే కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయ్యేటప్పటికి నెల్లూరు నగరంలో ఎక్కడ కూడా పెండింగ్ రోడ్లు, డ్రైనేజీలు, త్రాగునీరు, విద్యుత్, సీసీ కెమెరాలు అన్ని మౌలిక సదుపాయాలు పూర్తిచేయాలని మంత్రి నారాయణ దృఢ సంకల్పం తో ఉన్నానన్నారు. అదేవిధంగా అధికారులతో, స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. 39, 40వ డివిజన్లు కలిసిన ప్రాంతం మూలపేట, సంవత్సరాలుగా నేను ఈ ప్రాంతం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నానన్నారు. ఈ డివిజన్లలో పనులన్నీ కూడా దాదాపుగా పూర్తయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో 40వ డివిజన్ ప్రెసిడెంట్ నాని, 39వ డివిజన్ క్లస్టర్ అన్నంగి ప్రసాద్, గోగుల నాగరాజు, యూనిట్ ఇన్‌చార్జ్ కుమ్మతవల్లి, వైస్ ప్రెసిడెంట్ రాజేశ్వరి, మామిడాల మధు, అల్లంపాటి జనార్ధన్ రెడ్డి, వడ్లమూడి చంద్ర, బూత్ కన్వీనర్లు, కోబుత్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# పెంచలకోనలో భక్తుల రద్దీ

**రాపూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని పెంచలకోన పెనుశీల లక్ష్మినరసింహస్వామి దేవస్థానంకు శనివారం భక్తులరద్దీ కొనసాగింది. తెల్లవారుఝామున 4 గంటలకు శ్రీస్వామి వారికి అభిషేకం 10.30 గంటలకు శ్రీవార్లకు కళ్యాణోత్సవం, సాయంత్రం 5.30 గంటలకు చెంచులక్ష్మీ, ఆది లక్ష్మి సమేత లక్ష్మినరసింహస్వామివారికి తిరుచ్చి పల్లకిసేవ ప్రధానార్చకులు, వేదపండితుల మంత్రోచ్ఛరణలతో మంగళవాయిద్య, గిరిజనుల వాయిద్య నడుమ సహస్ర దీపాలంకరణసేవ అత్యంత కన్నులు పండువగా నిర్వహించారు. శ్రీస్వామి వారి దర్శనం కోసం అధిక సంఖ్యలో కోనకు విచ్చేసిన భక్తులు తీర్థ ప్రసాదములు స్వీకరించారు. శ్రీస్వామివారి దర్శనం కోసం వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కల్గకుండా క్యూలైన్ల ఏర్పాట్లు, మంచి నీరు సరఫరా, అన్నదానం తదితర కార్యక్రమాలను ఉప కమిషనర్, కార్యనిర్వహణాధికారి శ్రీనివాసులురెడ్డి పర్యవేక్షించారు.

### పుత్తూరు మున్సిపల్ కమిషనర్‌గా..

# నాగేశ్వరరావు బాధ్యతలు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తూ కమిషనర్‌గా పదోన్నతి పొందారు. అనంతరం కావలి పట్టణం మున్సిపల్ సిబ్బంది పారిశుద్ధ కార్యక్రమం ఘనంగా అభినందనలు తెలిపారు. అలాగే పుత్తూరు మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. అనంతరం సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి పారిశుధ్యంపై, పట్టణం పరిస్థితులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీవారి కల్యాణోత్సవం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మాగుంట లేఔట్‌లోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవస్థానం నందు కార్తీక మాసం సందర్భంగా భక్తులు శనివారం ఉదయం శ్రీవారి దర్శనం చేసుకున్నారు. కార్తీక బహుళ ఏకాదశి సందర్భంగా ఉదయం దేవస్థానం నందు శ్రీవారి కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకను తిలకించేందుకు భక్తులు విశేషంగా తరలివచ్చారు. శ్రీవారి కళ్యాణం చూడడానికి భక్తులకు రెండు కళ్ళు సరిపోవు అనేలా జరిగింది. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# మార్కింగ్ దాటి నిర్మాణాలు చేపట్టరాదు : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక సండే మార్కెట్ ప్రాంతంలో పట్టణ ప్రణాళిక విభాగం వారు శనివారం చేపట్టిన రోడ్డు ఆక్రమణల మార్కింగ్ పనులను పర్యవేక్షించారు. టౌన్ ప్లానింగ్ విభాగం ఇచ్చిన మార్కింగ్ పరిధి దాటి డ్రైను కాలువలపై మెట్లు, ర్యాంపులు నిర్మాణాలు చేయకుండా అధికారులు పర్యవేక్షించాలని కమిషనర్ సూచించారు. నిర్దేశించిన మార్కింగ్ పరిధి దాటి చేపట్టే నిర్మాణాలను తప్పనిసరిగా తొలగించి వేస్తామని ఈ సందర్భంగా కమిషనర్ స్థానిక దుకాణదారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రహంతూ జానీ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రఘురాం, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సతీష్, స్థానిక ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆనం అరుణమ్మకు కాకాణి పరామర్శ





**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా ప్రజాపరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాతృమూర్తి కోడూరు సరస్వతమ్మ ఇటీవల మృతి చెందడంతో, నెల్లూరు లోని ఆమె నివాసానికి వెళ్లి శ్రద్ధాంజలి ఘటించి, ఆనం విజయకుమార్ రెడ్డి, ఆనం అరుణమ్మ దంపతులను, కుటుంబసభ్యులు కాకాణి విజిత, పూజితలతో కలిసి మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి పరామర్శించడం జరిగింది.